# ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్

(రిజిష్టర్డ్ నెం. MSCS/CR/1101/2014) (మల్టీ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు)

ద్వారకానగర్, విశాఖపట్నం-530 016

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

మిత్రులారా!

గత 107 సం॥లుగా కార్యకలాపాలు నిర్వహిస్తూ, నేడు దక్షిణ భారతదేశంలోని కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులలో మన విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు 6,873 కోట్ల రూపాయల వ్యాపారాన్ని అధిగమించి అగ్రస్థానంలో ఉన్న విషయం మీకు తెలుసు. దేశంలోని మరే బ్యాంకులోను లేని ప్రయోజనాలను, నూతన పథకాలను సభ్యులకు సమకూరుస్తూ మన బ్యాంకు మీ అందరి ఆదరాభిమానాలతో మరింతగా పురోగమిస్తున్నది. గత 39 సంవత్సరాలుగా లాభాలను ఆర్జిస్తూ సభ్యులకు డివిడెండ్లను అందిస్తున్నది. అంతేకాక పలు సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నది. దీనిలో భాగమే సభ్యుల పిల్లలకు ప్రతి ఏటా అందజేస్తున్న "ప్రతిభా పురస్కార అవార్డులు". గడచిన 15 సంవత్సరాలలో 2019వ సంవత్సరం వరకు ఈ పథకం ద్వారా వివిధ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన సభ్యుల పిల్లలైన విద్యార్థులకు అవార్డులు, నగదు బహుమతులు అందజేయబడినాయి. బ్యాంకు నుండి అవార్డులు అందుకుంటున్న చిన్నారులు మరింత ఉత్సాహంతో ఉన్నత విద్యలను కొనసాగిస్తూ ఉన్నతస్థితికి చేరుకోవడం అందరికీ సంతోషదాయకం. అయితే 2020 మరియు 2021 గత 2 సంవత్సరాలలో పరీక్షలు నిర్వహించని కారణంగా ఈ ప్రతిభా పురస్కారములు రద్దు చేయడమైనది. ఈ ఏడాది "ఎ" తరగతి సభ్యుల (షేర్ హోల్డర్లు) పిల్లలకు **10వ తరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్, ఐ.ఐ.టి., ఎ.ఐ.ఈ.ఈ.ఈ., ఎన్.ఇ.ఇ.టి.**లలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. **2021-22** విద్యా సంవత్సరమునకు ఈ క్రింది అర్హతలు కలిగిన సభ్యులు తమ దరఖాస్తులను **జూలై 31**వ తేదీలోగా బ్యాంకు బ్రాంచీలయందు అందజేయవలసినదిగా కోరుచున్నాం. అర్హులుగా గుర్తించిన విద్యార్థులకు ముందుగా తెలియజేసిన తేదీన అవార్డులు అందజేయబడును.

1. 2021-22 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 90% మరియు అంతకు పైబడి లేక గ్రేడింగ్‌లో 9.5 పాయింట్లు అంతకు పైబడి మరియు ఇంటర్మీడియట్‌లో 90% లేక 900 మరియు అంతకు పైబడి మార్కులతో ఉత్తీర్ణులైనవారు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు.
2. ఎంసెట్, ఎ.ఐ.ఈ.ఈ.ఈ., నీట్ పరీక్షలలో 1000 లోపు, ఐ.ఐ.టి.-జె.ఈ.ఈ. పరీక్షలలో 500 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎవరైనా అర్హులు.
3. సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు దరఖాస్తు చేసుకొనేందుకు అర్హులు కారు.
4. ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు నందు 'ఎ' క్లాస్ సభ్యులుగా ఉన్న సభ్యుల పిల్లల తరపున సభ్యులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
5. తేది 31-3-2022 నాటికి కనీస షేరుధనము రూ. 500/-లు అంతకు పైబడి ఉండడంతోపాటు ఎటువంటి అనర్హతలు లేని సభ్యుల పిల్లలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.
6. తేది 15-8-2022 వరకు వచ్చే దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకొనబడును
7. ఈ అవార్డుల విషయంలో బ్యాంకు పాలకవర్గానిదే తుది నిర్ణయం.

**గమనిక :** దరఖాస్తు ఫారములు బ్రాంచి మేనేజర్ల వద్ద నుండి పొందవచ్చును.

విశాఖపట్నం, తేది 05-07-2022

ఇట్లు : **పాలకవర్గం**